

తెలంగాణ ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 261 శుక్రవారం 23 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

హర్మూజ్ జలసంధిలో కువైట్ ఆయిల్ ట్యాంకర్ పై దాడి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో హర్మూజ్ జలసంధిలో మరో వాణిజ్య నౌక పై దాడి జరిగింది. 21 మంది భారతీయ సిబ్బందితో కువైట్ జెండాతో ప్రయాణిస్తున్న 'ఎం/టీ అల్ దస్మా' ఆయిల్ ట్యాంకర్‌ను బుధవారం గుర్తుతెలియని ప్రొజెక్టైల్ ఢీకొట్టింది.


2

ఫ్రాన్స్‌లో అల్లర్ల పై ట్రంప్ వ్యాఖ్యలకు మాక్రాన్ ఘాటు కౌంటర్

విదేశీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
వలసదారుల వల్లే సమస్యలన్న ట్రంప్ వాదనను ఖండించిన ఫ్రాన్స్
ఏఐ ఫేక్ ఫొటోలతో దేశంపై దుష్ప్రచారం చేస్తున్నారన్న మాక్రాన్
ధరల పెరుగుదల, జీవన వ్యయమే నిరసనలకు అసలు కారణమని వెల్లడి


2

బీసీ కులగణనలో తప్పులుంటే సరిచేస్తాం..
సీఎం రేవంత్ కీలక ప్రకటన

- వివరాలు నమోదు కానివారు ప్రభుత్వానికి తెలియజేయాలని సూచన
- వచ్చే కేబినెట్‌లో కులగణన లెక్కల పై చర్చ
- ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తామని హామీ
- ముదిరాజ్ నాయకులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ
- పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటుకు హామీ

బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు.


2

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ వేడుకలు


2

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం
'నషా ముక్త్ భారత్' థీమ్‌తో ఈ ఏడాది వేడుకల నిర్వహణ
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శనలు

ఆర్థిక సంక్షోభంలో ఆదుకున్న భారత్‌కు శ్రీలంక మంత్రి కృతజ్ఞతలు


2

2022 నాటి కష్టాల నుంచి పూర్తిగా బయటపడ్డామని వెల్లడి
భవిష్యత్తులో రుణాల చెల్లింపుపై ఎలాంటి రిస్క్ లేదని ధీమా
వృద్ధి కోసం 1990ల నాటి భారత సంస్కరణలను ఆదర్శంగా తీసుకుంటామని ప్రకటన
నిలిచిపోయిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడి

ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించిన వెంకయ్యనాయుడు

హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన అలయ్ బలయ్ వేడుకలు
'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' ఇతివృత్తంతో కార్యక్రమం
ఐక్యతను చాటిన సాంస్కృతిక సమ్మేళనమని వక్తుల ప్రశంస


2

2028లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమన్న అర్వింద్


2

గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడంతోనే కేటీఆర్ అలా చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు
గతంలో కేసీఆర్ పాత సచివాలయానికి వెళ్తే ఓడిపోతారని ఎవరో చెప్పడంతో కొత్త సచివాలయం నిర్మించారని వ్యాఖ్య
కేటీఆర్ గడ్డం పెరుగుతుందేమో కానీ సీఎం మాత్రం కాలేరంటూ అర్వింద్ ఎద్దేవా

డిండి ప్రాజెక్టుకు పాలమూరు నుంచి నీటి తరలింపును ఆపాలని విజ్ఞప్తి


2

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమైన మహబూబ్‌నగర్ నేతలు
ప్రస్తుత విధానంతో పాలమూరు ఆయకట్టుకు నష్టం తప్పదని ఆందోళన
అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ

బీసీ కులగణనలో తప్పులుంటే సరిచేస్తాం.. సీఎం రేవంత్ కీలక ప్రకటన

బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో ఎవరూ చేయని సాహసం తమ ప్రభుత్వం చేసిందని, ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి తొలిసారిగా బీసీల జనాభా లెక్కలను తేల్చామని అన్నారు. ఏ కులం వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలు అందించాలని సూచించారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి లెక్కలను మరింత పక్కాగా చేస్తామని వెల్లడించారు. తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని రేవంత్ రెడ్డి అన్నారు. ముదిరాజ్‌లను ప్రస్తుతం బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం స్పందించారు. ఈ అంశంపై ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్రుల్లో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పలువురికి పదవులు కల్పించామని, మిగిలిన నాయకులకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. తన పనితీరుపై మాట్లాడుతూ పరోక్షంగా గత సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని, తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని వ్యాఖ్యానించారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. పండుగ సాయన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ సమీపంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. బలహీనవర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించిన వెంకయ్యనాయుడు

ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు. 'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత - అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.

2028లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమన్న అర్వింద్

తెలంగాణలో బీజేపీ మౌనంగా ఉందన్న ప్రచారాన్ని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తోసిపుచ్చారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాషాయ సునామీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ గెలుపు కోసం తెరవెనుక పనులు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు లేకుండానే విజయం సాధిస్తామని అన్నారు. గురువారం నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పరస్పరం కాపాడుకుంటున్నారని అర్వింద్ ఆరోపించారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు చర్చలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ హైకమాండ్ సీఎం రేవంత్‌రెడ్డిపై అసంతృప్తితో ఉందని, బీఆర్ఎస్‌తో పొత్తు ద్వారా ఆయనను పదవి నుంచి తప్పించే ఆలోచనలో ఉందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పాలనలో అవినీతికి వేదికగా మారిందని అర్వింద్ విమర్శించారు. గతంలో లక్షల కోట్లు దోచుకున్నారంటూ ఆరోపణలు ఎదుర్కొన్న బీఆర్ఎస్‌కు ప్రజలు మళ్లీ ఎందుకు ఓటేస్తారని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో పెయిడ్ ప్రచారాలు చేయించుకుంటూ ఆ పార్టీ గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. త్వరలో పత్రికలు, టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా వేదికలపై బీజేపీ మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని చెప్పారు. తమ ప్రశ్నలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాల్సి వస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ను ఎవరూ ఓడించాల్సిన అవసరం లేదని, ఆ పార్టీనే కనుమరుగవుతుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గడ్డం పెంచడంపైనా అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడంతోనే కేటీఆర్ అలా చేస్తున్నారేమోనని సెటైర్ వేశారు. గతంలో కేసీఆర్ పాత సచివాలయానికి వెళ్తే ఓడిపోతారని ఎవరో చెప్పడంతో కొత్త సచివాలయం నిర్మించారని, అయినా ఎన్నికల్లో గెలవలేక పోయారని అన్నారు. ముఖ్యమంత్రి కావాలనే ఆశతో గడ్డం పెంచుకోవడం కేటీఆర్‌తోనే మొదలుకాలేదని, గతంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా గడ్డం పెంచారని గుర్తుచేశారు. ఆయన గడ్డం పెరిగిందే తప్ప కాంగ్రెస్ పార్టీ బలపడలేదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ గడ్డం పెరుగుతుందేమో కానీ సీఎం మాత్రం కాలేరంటూ అర్వింద్ ఎద్దేవా చేశారు.

ఆర్థిక సంక్షోభంలో ఆదుకున్న భారత్‌కు శ్రీలంక మంత్రి కృతజ్ఞతలు

తమ దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న తరుణంలో అండగా నిలిచిన భారత ప్రభుత్వానికి, భారత ప్రజలకు శ్రీలంక ప్రభుత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో పాల్గొన్న శ్రీలంక పరిశ్రమలు, వ్యవస్థాపక అభివృద్ధి శాఖ డిప్యూటీ మంత్రి చతురంగ అబేసింఘే ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో భారత్ తమకు వెన్నెముకగా నిలిచిందని ఆయన కొనియాడారు. 2022లో శ్రీలంకను చుట్టుముట్టిన తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని అబేసింఘే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో ఇంధనం, నిత్యావసరాల తీవ్ర కొరతతో పాటు ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటడం, విదేశీ మారక ద్రవ్య నిల్వలు అడుగంటడంతో దేశం అల్లకల్లోల స్థితిని ఎదుర్కొందని వివరించారు. "ఆ కష్టకాలంలో మాకు తోడుగా నిలిచిన భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా ధన్యవాదాలు. మీరు అందించిన ఆర్థిక సహాయం సంక్షోభం నుంచి గట్టెక్కడానికి మాకు ఎంతగానో దోహదపడింది" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీలంక సంక్షోభం నుంచి పూర్తిగా కోలుకుందని, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అబేసింఘే తెలిపారు. రుణాల పునర్‌వ్యవస్థీకరణతో పాటు భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కీలక సంస్కరణలు ప్రవేశపెట్టామని వివరించారు. భవిష్యత్తులో రుణ చెల్లింపుల విషయంలో ఎటువంటి రిస్క్ ఉండదని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఇకపై దేశాన్ని స్థిరత్వం నుంచి వృద్ధి పథం వైపు నడిపిస్తామని, ఇందులో మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వెల్లడించారు. 1990లలో భారత్ క్రమంగా తన మార్కెట్లను తెరిచిన విధానం తమకు ఒక ఆదర్శమని అభిప్రాయపడ్డారు. పారా-టారిఫ్‌లను తొలగించడం, మరిన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి చర్యలతో వృద్ధిని సాధిస్తామని చెప్పారు. 2019 నుంచి నిలిచిపోయిన అనేక ప్రాజెక్టులను ఇప్పుడు తిరిగి ప్రారంభిస్తున్నామని, రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో పారిశ్రామిక, ఆర్థిక మార్పుల కోసం ఇతర దేశాలతో భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నామని అబేసింఘే స్పష్టం చేశారు.

హర్మూజ్ జలసంధిలో కువైట్ ఆయిల్ ట్యాంకర్ పై దాడి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో హర్మూజ్ జలసంధిలో మరో వాణిజ్య నౌక పై దాడి జరిగింది. 21 మంది భారతీయ సిబ్బందితో కువైట్ జెండాతో ప్రయాణిస్తున్న 'ఎం/టీ అల్ దస్మా' ఆయిల్ ట్యాంకర్‌ను బుధవారం గుర్తుతెలియని ప్రొజెక్టైల్ ఢీకొట్టింది. ఈ ఘటనలో సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ వెల్లడించారు. "అక్టోబర్ 21న హర్మూజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న కువైట్ ఆయిల్ ట్యాంకర్ 'అల్ దస్మా' పై ప్రొజెక్టైల్ దాడి జరిగింది. నౌకలోని 21 మంది భారత సిబ్బందితో పాటు మిగతా వారంతా క్షేమంగా ఉన్నారు. ప్రస్తుత పరిస్థితిని మేము నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. సిబ్బంది భద్రతకు సంబంధించి షిప్ మేనేజ్‌మెంట్ కంపెనీతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం" అని సోనోవాల్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఒమన్‌లోని బుఖాకు పశ్చిమంగా 11 నాటికల్ మైళ్ల దూరంలో ఈ దాడి జరిగినట్లు యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ గుర్తించింది. ప్రొజెక్టైల్ ఢీకొన్న వెంటనే నౌకలో మంటలు చెలరేగగా, అప్రమత్తమైన సిబ్బంది వాటిని తక్షణమే అదుపులోకి తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడులు పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అక్టోబర్ 16న కూడా 15 మంది భారత సిబ్బందితో ప్రయాణిస్తున్న 'ఎంటీ ఎస్‌టీ 3' అనే మరో క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ పై ఇదే తరహా దాడి జరిగింది. ఆ ఘటనలోనూ భారతీయులంతా సురక్షితంగా బయటపడ్డారు. అంతర్జాతీయ జలాల్లో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి భద్రత కల్పించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా భారత్ మరోసారి ఉద్ఘాటించింది.

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ వేడుకలు

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహించే 'అలయ్ బలయ్' సాంస్కృతిక కార్యక్రమం ఈరోజు అట్టహాసంగా ప్రారంభమైంది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మిల నేతృత్వంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెబుతూ, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ప్రతి ఏటా దసరా తర్వాత కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. బతుకమ్మ, బోనాలు, దప్పు, గుస్సాడీ, కోలాటం వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది 'నషా ముక్త్ భారత్' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ వేడుకలకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలు పార్టీల నేతలు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో రాణించిన వారిని సత్కరించనున్నారు. వచ్చిన అతిథుల కోసం తెలంగాణ సంప్రదాయ వంటకాలతో విందు ఏర్పాటు చేస్తున్నారు. 2005లో దత్తాత్రేయ ప్రారంభించిన ఈ అలయ్ బలయ్, తెలంగాణ వారసత్వాన్ని జరుపుకొనే ఒక ప్రముఖ సామాజిక-సాంస్కృతిక వేడుకగా గుర్తింపు పొందింది.

డిండి ప్రాజెక్టుకు పాలమూరు నుంచి నీటి తరలింపును ఆపాలని విజ్ఞప్తి

డిండి ప్రాజెక్టుకు పాలమూరు ప్రాంతం నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమై వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ బృందంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ నేత జానా రెడ్డితో పాటు పలువురు స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు. సుమారు గంటన్నర పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో, డిండి ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలను నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాము డిండి ప్రాజెక్టుకు నీటి సరఫరా చేయడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరుల నుంచి నీటిని మళ్లిస్తే పాలమూరు ఆయకట్టుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు వివరించారు. కావున, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే అంశాన్ని పరిశీలించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. పాలమూరు నేతలు వ్యక్తం చేసిన అభ్యంతరాలను, అభిప్రాయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సావధానంగా ఆలకించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించి, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తమ ప్రాంత ప్రయోజనాలను కాపాడాలన్న విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఈ సందర్భంగా నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఫ్రాన్స్‌లో అల్లర్ల పై ట్రంప్ వ్యాఖ్యలకు మాక్రాన్ ఘాటు కౌంటర్

ఫ్రాన్స్‌లో ఇటీవల చెలరేగిన హింసాత్మక నిరసనలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ తీవ్రంగా స్పందించారు. ఫ్రాన్స్‌లో నెలకొన్న ఉద్రిక్త సామాజిక వాతావరణాన్ని కొందరు విదేశీ నేతలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా 'అట్లాంటిక్ అవతలి వైపు ఉన్న నేతలు' చేస్తున్న వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కానివి, అవివేకమైనవి అని చురకలంటించారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న అల్లర్లకు వలసదారులే కారణమని, వెంటనే సరిహద్దులు మూసివేయాలని ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. దీనిపై మాక్రాన్ స్పందిస్తూ.. "కొన్ని విదేశీ శక్తులు మా దేశంలో జరిగిన ఘటనల గురించి తప్పుడు సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో ఉన్న కొందరు నేతలు, ఏఐ సృష్టించిన నకిలీ చిత్రాలను, కట్టుకథలను అమాయకంగా నమ్మి మా దేశాన్ని వారి రాజకీయాలకు వాడుకుంటున్నారు. ఇది మాకు అవసరం లేదు" అని స్పష్టం చేశారు. ఫ్రాన్స్‌పై వలసదారులు, ఇస్లామిస్టులు దండెత్తారని వస్తున్న ప్రచారాన్ని ఆయన పూర్తిగా అవాస్తవం అని కొట్టిపారేశారు. మరోవైపు ట్రంప్ తన సోషల్ మీడియాలో.. "ఫ్రాన్స్ తగలబడిపోతోంది! వేరే ప్రపంచం నుంచి వచ్చిన విద్వేషపూరిత ప్రజల వలసల వల్ల ఒకప్పటి గొప్ప దేశం నాశనమైంది. ఆలస్యం కాకముందే సరిహద్దులు మూసేయండి" అని పోస్ట్ చేశారు. పారిస్ త్వరలో ముస్లిం నగరంగా మారిపోతుందని కూడా ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఫ్రాన్స్‌లో నిరసనలకు వలసలు కారణం కాదని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అధిక ద్రవ్యోల్బ ణం, పెరిగిపోతున్న జీవన వ్యయం, మెరుగైన పాఠశాల పరిస్థితులు, మరిన్ని ప్రభుత్వ సేవలు కావాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, కార్మిక సంఘాలు ఈ ఆందోళనలు చేపట్టాయి. ఈ నిరసనల్లో వలసల ప్రస్తావనే లేదని నివేదికలు చెబుతున్నాయి. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకుండా ఉండేందుకు సంబంధిత దేశాలకు అవసరమైన వివరణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారోట్ తెలిపారు. "మా దేశాన్ని విమర్శిస్తున్న వారెవరూ మా దేశాన్ని ప్రేమించేవారు కాదు" అని మాక్రాన్ ఆవేదన వ్యక్తం చేశారు.

సంపాదకీయం

ఎల్‌నినోతోనైనా కళ్లు తెరుద్దాం!



ఈ ఏడాది దేశంలో ఖరీఫ్ వర్షపాతం 13శాతం తగ్గిందని అంచనా. తెలుగు రాష్ట్రాలు, ఇంకా కొన్ని చోట్ల ఇది 18-- నుంచి 25శాతం ఉండొచ్చు. ఉత్తర కర్ణాటక వంటి వర్షాభావ, మెట్టప్రాంతాలు ఇంకా ఇబ్బందుల్ని ఎదుర్కోవచ్చు. తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో వరి ఎండిపోయే అవకాశం ఉంది. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో వల్ల 30 లక్షల టన్నులు తగ్గుతాయని అంటున్నారు. అంటే 1 శాతమే కాబట్టి ఆహారపరంగా భయపడనక్కర్లేదు. మన దేశంలో సాగునీటి ప్రాజెక్టుల పట్ల శ్రద్ధ వల్ల సుమారు 60 శాతం పంట భూములకు నికర నీటి వసతి అందుబాటులోకొచ్చింది. రెండు పంటలైతే 73 నుంచి 75 శాతం ఉన్నట్లు. కానీ నీరు అందుబాటు, ఎప్పుడో కరవు కాలంలో ప్రవేశపెట్టిన ఎంఎస్‌పీ పద్ధతిని ఇంకా కొనసాగించటం, ఉచిత విద్యుత్ వల్ల.. డిమాండ్ తగ్గుతున్న వరి పండించే ఆనవాయితీ నుంచి ఇంకా మనం బయటపడలేదు. తెలంగాణలో చిన్న నీటి, ఎత్తిపోతల పథకాల బదులు భారీ, అసంబద్ధ ప్రాజెక్టుల్ని కట్టటం తీవ్ర అభ్యంతరకరమైనా.. రుతుపవనాలపై ఆధారపడ్డ దేశంగా నీటి రిజర్వాయర్లు, బ్యారేజీలు అవసరం. ప్రస్తుతం తెలంగాణలో 62 శాతం నికర నీటి వసతి పొలాలకు ఉంది. కానీ ప్రజలు అన్నం తగ్గించి, గుడ్లు, మాంసం, చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు వంటివి ఎక్కువ ఉపయోగిస్తున్నా.. నీటి వనరులున్నాయి గదా అని వరి ఎక్కువగా పండిస్తున్నాం. డిమాండ్ లేని వరి సాగు వద్దన్న వారిని తిట్టిపోస్తున్నాం. దీనివల్ల రాష్ట్రం ఏర్పడినప్పుడు 44 లక్షల టన్నులున్న వరి ఉత్పత్తి.. గత ఏడాది 1 కోటీ 75 లక్షలకి చేరింది. 400శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పన్నెండేళ్ల క్రితం వరి దిగుబడి 72 లక్షల టన్నులుంటే, ఇప్పుడు 81 లక్షల టన్నులకి పెరిగింది. అంటే 10 శాతం దాకా. ఏపీలో నికర నీటి వసతి ఎక్కువనుకుంటాంగానీ.. రాజస్థాన్‌తో సమానంగా 52 శాతం మాత్రమే. అయితే డిమాండ్ ఉన్న పండ్లు, కూరగాయలు, ఇతర ఉద్యానవన పంటల దిగుబడి తెలంగాణలో తగ్గగా, ఏపీలో భారీగా పెరిగింది. ఏపీలో 1.4 కోట్ల టన్నుల నుంచి 2.8 కోట్ల టన్నులకు, యూపీలో గత పదేళ్లలో 3.3 కోట్ల టన్నుల నుంచి 5.3 కోట్ల టన్నులకు, మహారాష్ట్రలో 1.8 కోట్ల టన్నుల నుంచి 3.3 కోట్ల టన్నులకు ఉద్యాన దిగుబడి పెరిగింది. తెలంగాణలో 83 లక్షల టన్నుల నుంచి 30 లక్షలకు తగ్గింది. వ్యవసాయంలోని మరో అంశం విద్యుత్తు. భూగర్భ జలాలు ఎండిపోవటం వల్ల తెలంగాణలోని 30 లక్షల బోర్లతో ఉచిత విద్యుత్ వినియోగం పెరగటం తప్ప నీరు రావటం లేదు. దీంతోపాటు, ఇళ్లలోనూ ఫ్యాన్లు, ఏసీల వినియోగం పెరగటంతో.. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గత సంవత్సరం అక్టోబర్‌లో 15,000 మెగావాట్లుండగా, ఈ ఏడాది 20,000 మెగావాట్లకి పెరిగింది. ఇందులో 25 నుంచి 27 శాతం రైతుల ఉచిత విద్యుత్ ఖాతాలోకి పోతోంది. మీటర్లు బిగించకపోవటం వల్ల రైతుల పేరుతో ఇతరులు దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. విద్యుత్‌కు యూనిట్ రూ.15 ఇస్తానన్నా మార్కెట్‌లో దొరకటం లేదని ముఖ్యమంత్రి వాపోతున్నారు. మనం కూడా పౌరులుగా ఇళ్లలో విద్యుత్‌ను పొదుపుగా ఉపయోగించుకోవటం వంటి మార్గాల్లో సహకరించాలి. సూపర్ ఎల్‌నినో ప్రభావిత ఇంకో అంశం తాగునీరు. హైదరాబాద్‌నే తీసుకుందాం. లండన్, టోక్యో వంటి మహానగరాల కంటే ఎక్కువ నీటి సరఫరా జరుగుతోంది. హైదరాబాద్‌కి రోజుకి 260 కోట్ల లీటర్లు. అంటే, తలసరి 210 లీటర్లు. మన అవసరం 135 లీటర్లు. అయినా మంచినీటికి కటకట. లండన్‌లో 135 లీటర్లు, బెర్లిన్‌లో 110, టోక్యోలో 170, డాలస్‌లో 204 లీటర్లు మాత్రమే తలసరి సరఫరా చేస్తున్నారు. ఈ నగరాలన్నిటిలోనూ 24 గంటలూ తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్‌లో 210 లీటర్లు ఇస్తున్నా, రెండురోజులకోసారి కొద్ది గంటలు వస్తే అదృష్టమనుకునే ప్రాంతాలు చాలా ఉన్నాయి. నగరం నడిబొడ్డున ఉన్న ప్రాంతంలో కూడా మంచినీటికి కటకట. ఇందుకు కారణం, 'మనం మంచినీరు తెస్తున్నాం, పంపిణీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశాం.

ప్రకృతి విపత్తులను ముందే పసిగట్టే చెట్లు , ప్రకృతిలో కనిపించే సూచనలు

ప్రకృతి మనతో ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటుంది. మనం దాని భాష అర్థం చేసుకోవాలి. కొన్ని చెట్లు, జంతువులు, కీటకాలు వాతావరణంలో వచ్చే మార్పులను, భూమిలో జరిగే అలజడిని మనకంటే నెలల ముందే పసిగడతాయి. ఎందుకంటే వాటి బతుకు దాని మీదే ఆధారపడి ఉంటుంది. కరువును, ఎల్ నినోను ముందే చెప్పే చెట్లులి

-నేరేడు చెట్టు

కరువును చెప్పే పెద్ద గురువు. దీని వేర్లు 60 నుండి 80 అడుగుల లోతు వరకు భూమిలోకి పోతాయి. భూగర్భ జలాలు తగ్గిపోగానే చెట్టుకు ప్రమాదం అర్థమవుతుంది. వెంటనే అది కొత్త ఆకులు, కొమ్మలు పెంచడం ఆపేసి, ఉన్న శక్తినంతా పూత, పిందె, కాయలు కాయడానికి వాడేస్తుంది. ఫిబ్రవరి, మార్చి నెలల్లోనే నేరేడు చెట్టు నిండా కాయలు కాసి, కానీ కాయ సైజు చిన్నగా ఉంటే, ఆ ఏడాది వర్షాలు తక్కువ పడి కరువు వచ్చే సూచన. దీన్నే 'స్ట్రెస్ ఫ్రూటింగ్' అంటారు. అంటే కష్టంలో కాయడం. తాను బతకకపోయినా, తన విత్తనాలతో జాతిని కాపాడుకోవాలని చెట్టు ఆరాటం.

చింత చెట్టు కూడా ఇలాగే ప్రవర్తిస్తుంది. సాధారణంగా ఉగాది తర్వాత చిగురించే చింత చెట్టు, కరువు రాబోతుంటే ఉగాదికి ముందే లేత చిగురు, నిండా పూత ఒకేసారి వేస్తుంది. భూమిలో 100 అడుగుల లోతున నీళ్ళు తగ్గాయని దాని వేర్లకు తెలిసిపోతుంది. అప్పుడు చెట్టు 'ఇక చివరి ప్రయత్నం' అన్నట్టు విత్తనాలను విపరీతంగా ఉత్పత్తి చేస్తుంది.

-వేప చెట్టు

కరువు ముందు డిసెంబర్, జనవరిలోనే నిండా పూత పూస్తుంది. కానీ ఆ సంవత్సరం వేప గింజల్లో నూనె శాతం చాలా తక్కువగా ఉంటుంది. ఎందుకంటే చెట్టు నూనె తయారుచేయడానికి కావాల్సిన నీటిని ఆదా చేసుకుంటుంది. మన తాతలు వేప పూతను చూసి 'ఈ ఏడాది వానలు గట్టిగా లేవు' అని తేల్చేసేవారు.

-తుమ్మ చెట్టు

నీటి ఎద్దడి రాగానే ఆకులన్నీ రాల్చేస్తుంది. ఆకు ఉంటే నీరు ఆవిరైపోతుంది కాబట్టి, చెట్టు తనను తాను కాపాడుకోవడానికి ఆకులు లేకుండా ముళ్ళతో మిగిలిపోతుంది. అయితే అదే సమయంలో నిండా కాయలు కాస్తుంది. తుమ్మ చెట్టు ఇలా మారిపోతే ఆ ప్రాంతంలో రాబోయే 6 నెలలు వర్షాభావం తీవ్రంగా ఉంటుంది అని అర్థం. వరదలు, అతివృష్టిని ముందే చెప్పే చెట్లు

-మర్రి చెట్టు

వరదలకు ముందు ఒక విచిత్రమైన పని చేస్తుంది. దాని ఊడలు నేలను తాకకముందే విపరీతంగా పెరిగి, వేగంగా నేలలోకి దిగబడిపోతాయి. భూమిలో తేమ శాతం 80 దాటిందని, గాలిలో నీటి ఆవిరి ఎక్కువైందని చెట్టుకు తెలియగానే, అది ఆ అదనపు తేమను పీల్చుకోవడానికి ఊడలను సిద్ధం చేస్తుంది. వరద రావడానికి ఒక నెల ముందు ఈ మార్పు మొదలవుతుంది.

-కొబ్బరి చెట్టు

భారీ వర్షాలు రాబోతున్నాయని తెలియగానే దాని ఆకులు సాధారణం కంటే ముదురు ఆకుపచ్చ రంగులోకి మారిపోతాయి. కాయలు కూడా లావుగా, నిండా నీళ్ళతో తయారవుతాయి. చెట్టు నీటిని నిల్వ చేసుకోవడం మొదలుపెట్టింది అని దీనర్థం.

-వెదురు

పూత ఒక అద్భుతమైన సూచిక. సాధారణంగా వెదురు 40 నుండి 50 ఏళ్లకు ఒకసారి పూస్తుంది. కానీ ఒక అడవిలో ఉన్న వెదురు అంతా ఒకేసారి పూసి, ఆ తర్వాత చనిపోతే దాన్ని 'గ్రెగేరియస్ ఫ్లవరింగ్' అంటారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఇలా వెదురు పూత వచ్చిన 1 లేదా 2 ఏళ్ళలో భయంకరమైన వర్షాలు, వరదలు వస్తాయని నమ్ముతారు. 2006లో మిజోరంలో వెదురు విపరీతంగా పూసిన తర్వాత అక్కడ వరదలు బీభత్సం సృష్టించాయి.

-భూకంపం, తుఫానును ముందే చెప్పే సూచనలు

భూకంపం ముందు భూమిలో నుండి రాడాన్ అనే వాయువు విడుదల అవుతుంది. ఈ వాయువు ప్రభావంతో యూకలిప్టస్, పైన్ చెట్ల ఆకులు హఠాత్తుగా పసుపు రంగులోకి మారిపోతాయి. చైనాలో 1975లో వచ్చిన భూకంపానికి ముందు ఇలా జరిగింది. అలాగే భూమిలో విద్యుత్ క్షేత్రం మారడం వల్ల రావి చెట్టు ఆకులు ఒకదానికొకటి అతుక్కుపోయి, గలగల శబ్దం చేయడం మానేస్తాయి. తుఫాను రాబోతుంటే తాటి చెట్టు మట్టలు 2 రోజుల ముందే విపరీతంగా రెపరెపలాడతాయి. వాతావరణ పీడనం ఒక్కసారిగా పడిపోవడమే దీనికి కారణం. అదేవిధంగా కానుగ చెట్టు బిపుప్పులు తుఫానుకు ఒక రోజు ముందు సాయంత్రం అన్నీ ఒక్కసారిగా రాలిపోతాయి. గాలిలో తేమ, పీడనం మార్పును పువ్వు తట్టుకోలేక రాలిపోతుంది.

-జంతువులు

కూడా విపత్తును ముందే పసిగడతాయి. భూకంపం ముందు 1-2 రోజులు కుక్కలు తీవ్రంగా మొరుగుతాయి, పాములు పుట్టల నుండి బయటకు వచ్చేస్తాయి, చెరువుల్లో చేపలు నీటి పైకి ఎగిరి గెంతుతాయి. వరద రావడానికి ముందు చీమలు తమ గుడ్లను నోట కరుచుకుని ఇంటి గోడలు, చెట్లు ఎక్కుతాయి.

-ముఖ్యమైన మాట:

ఒక్క చెట్టును చూసి కరువు లేదా వరద అని తేల్చేయకూడదు. మన పెద్దవాళ్ళు ఎప్పుడూ 3 లేదా 4 సూచనలు కలిపి చూసేవారు. నేరేడు విపరీతంగా కాసింది, చీమలు ఇల్లు మారుస్తున్నాయి, బావిలో నీళ్ళు వేడెక్కాయి, తాటి మట్ట రెపరెపలాడుతోంది -- ఈ నాలుగూ కనిపిస్తే 'ఏదో పెద్ద ప్రమాదం ఉంది, జాగ్రత్తపడు' అనేవారు.

ప్రకృతి మనతో ప్రతి క్షణం మాట్లాడుతుంది. చెట్టు, పుట్ట, పక్షి, చీమ అన్నీ దాని దూతలే. మనం ఆ భాష వినడం మానేశాం. ప్రకృతిని గమనించినవాడు విపత్తు నుండి బయటపడతాడు. గమనించనివాడు ప్రకృతి ప్రకోపానికి బలి అవుతాడు.



(సేకరణ: ఏనుగుల వీరాంజనేయులు సీనియర్ జర్నలిస్ట్)

ఆర్యవైశ్యసంఘం దుర్గాదేవి నవరాత్రి వేడుకలకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం

-ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్
తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ మడుపు రాంప్రకాష్ చేతుల మీదుగా బెల్లంపల్లి ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులకు అవార్డు, ప్రశంసా పత్రం

తెహెల్కా న్యూస్అక్టోబర్ 22బెల్లంపల్లి ప్రతినిధి:

బెల్లంపల్లిపట్టణంలోని శ్రీవాసవిపంచాయతన క్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవ వేడుకలకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కింది.బుధవారం రోజు రాత్రి ఆర్యవైశ్య బృందం బృందం 1500 ప్రతినిధులతో భజన, కోలాటం ప్రదర్శన, కోలాటం ఒగ్గు కళాకారులతో నృత్య ప్రదర్శన,చిరుతల రామాయణం కళాకారులతో నృత్య ప్రదర్శన లతో అత్యంతవైభవంగా ఉత్సవవేడుకలను పట్టణంలోని ప్రధాన రహదారి గుండా నిర్వహించగా చంద్రాపూర్ బ్యాండ్,మహిళల కోలాటాలతో, భజన బృందం వారితో బెల్లంపల్లిలో మొట్ట మొదటిసారిగా డ్రోన్ సహకారంతో 10ఞ20 సైజ్ ఎల్ఈడి ప్రదర్శన, డ్రోన్ హెలికాప్టర్ తో అమ్మవారికి పుష్పార్చన మొట్ట మొదటిసారిగా 1008 మహిళా సోదరీ మణులచే కుంకుమార్చన, లక్ష్మీనరసింహ స్వామి, వరాహస్వామి,ఆంజనేయ స్వామి వార్ల భారీ వేషాధారణలతో మహా ప్రదర్శన,శోభాయాత్రలో 1500 మందితో భారీప్రదర్శన నిర్వహించ బడింది. సంబంధిత వేడుకలను ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో హాజరై ల అరుదైన రికార్డుగా నమోదుచేసి ప్రశంస పత్రాన్ని,



అవార్డును సంబంధిత ప్రతినిధి తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ మడుపు రాంప్రకాష్ చేతుల మీదుగా ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధరంగాలలో విశేషమైన ప్రతిభ కనబరిచిన వారికి,అరుదైన సేవలకు, వినూత్నమైన రూపకల్పనలకు ప్రోత్సాహకరంగా లండన్ నగరంలోని ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలో నమోదు చేయడం జరుగుతుందన్నారు.సంబంధిత సేవలలో నేటి దేశప్రధాని నరేంద్రమోడీ నాటి గుజరాత్ సి.ఎమ్. గా ఉన్న సమయంలోను వండర్ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కాబడ్డారని అదేవిధంగా పలువురు విశేష ప్రతిభను కనబరిచిన కళాకారులకు వినూత్న రూపకల్పనలు చేసిన నిపుణులకు తమ సంస్థలో చోటుదక్కడం తోపాటు ప్రశంసాపత్రం, అవార్డులను బహికరించడం జరుగుతుందన్నారు. బెల్లంపల్లి పట్టణం శ్రీ వాసవి పంచాయతన క్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా వివిధ కళారూపాలు పట్టణ ప్రజలను ఆకట్టుకోవడం జరిగిందని సంబంధిత ప్రదర్శనలు



నిర్వహించిన బెల్లంపల్లి ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులకు తమ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లలో చోటు దక్కిందన్నారు.బెల్లంపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మేడి పున్నం చంద్రు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు నలుమాసు సంతోష్,యువజన సంఘం అధ్యక్షులు పుల్లూరు వెంకటేశ్వర్లు,మహిళా సంఘం అధ్యక్షురాలు బాల విజయలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం నాయకులు రేణికుంట్ల శ్రీనివాస్, బాల సంతోష్, దత్తాత్రేయ శ్రీనివాస్ ,బాల్ ప్రసాద్ తోపాటు కమిటీ కార్యవర్గసభ్యులు ఏర్పాటు చేసిన ఉత్సవ వేదికలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంస పత్రాలను, అవార్డులను స్టేట్ కోఆర్డినేటర్ మడుపు రాం ప్రకాష్ అందజేశారు. నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించి రాబోయే రోజుల్లోనూ ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం తోపాటు తమ సేవలను విస్తరించాలని ఆయన సూచించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులను శాలువాలతో సన్మానించారు.

స్వర్ణగిరి క్షేత్రంలో ప్రారంభమైన పవిత్రోత్సవాలు

-సూర్య ప్రభ వాహనం పైన దర్శనమిచ్చిన స్వర్ణగీరీషుడు
-పెద్ద శేష వాహనం పై ఊరేగిన శ్రీనివాసుడు.

తెహెల్కా న్యూస్ భువనగిరి 22-10-2026.

తెలంగాణరాష్ట్రంలోనిప్రాముఖ్య వైష్ణవ పుణ్య క్షేత్రమైన యాదాద్రి తిరు మల దేవస్థానం స్వర్ణగిరి శ్రీ వెంకటే శ్వర స్వామి దేవస్థానం లో గురువారం నుండి ఘనంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు. పవిత్రోత్స వాల తొలిరోజు సంద ర్భంగా వేంకటేశ్వర స్వామి వారు సూర్యప్రభ వాహనంపై కొలువు దీరి భక్తులకు దివ్య మంగళ దర్శ న మిచ్చారు.సూర్య ప్రభవాహన సేవలో స్వామి వారిని దర్శించు కున్న భక్తులు గోవింద నామ స్మ రణతో క్షేత్రాన్ని మార్మోగించారు.



సూర్య ప్రభ వాహనంపై విరాజి ల్లిన శ్రీవారి దివ్య రూపం భక్తుల కు కనుల పండువగా నిలిచింది. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి పెద్ద శేష వాహనం పైన ఆలయ మాడవీధు లలో తిరుగుతూ భక్తులకు స్వామివారి దివ్య స్వ రూపాన్ని ప్రసాదించారు. స్వామి వారి దివ్య మంగళ



స్వరూపాన్ని చూసి భక్తులు ఆనంద పరవశు లయ్యారు.

ప్రాథమిక పాఠశాలలు,అంగన్వా డీ కేంద్రాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

తెహెల్కా న్యూస్ భువనగిరి22-10-2026.



బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్ర భవనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రం భవనాని పరిశీలించి విద్యార్థులు చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశిం చారు. అనంతరం ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం మరుగుదొడ్ల నిర్వహణ తదితర మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రస్తుతం ఎంత మం ది విద్యార్థులు చదువుతున్నారు గ్రామంలో మొత్తం ఎంతమంది పాఠశాల వయస్సు పిల్లలుఉన్నా రు, వారిలో ఎంతమంది ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారనే వివ రాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠ శాలల్లో నాణ్యమైన విద్యతో పా టు మెరుగైన వసతులు కల్పించి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యా ర్థులు సైతం ప్రభుత్వ పాఠశాల ల్లో చేరేలా తల్లిదండ్రులకు అవ గాహన కల్పించాలని సూచించా రు.అనంతరం రామునితండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు వంట తయారీ, ఆహార పంపిణీకి అనుకూలంగా ఉండేలా కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాల ని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాల లు,అంగన్వాడీ కేంద్రాల్లో విద్యా ర్థులు, చిన్నారులకు సురక్షితమై నవాతావరణం, నాణ్యమైన విద్య మెరుగైన మౌలిక వసతులు క ల్పించేందుకు అధికారులు ప్రాధా న్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బొమ్మలరామారం మం డలం మల్యాల గ్రామంలోని కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, కేజీబీవీ జూనియ ర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ఈవిద్యా సంవత్స రం నుంచి జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్ష ణ తరగతులు నిర్వహిం చేందు కు అవసరమైన ఏర్పాట్లపై కలెక్ట ర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ తరగతుల నిర్వహణకు అవసర మైన తరగతి గదులు,విద్యార్థు ల వసతి,ఇతర మౌలిక సదుపా యాలను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు.విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు, వారు పోటీ పరీక్షలకు సమర్థవం తంగా సిద్ధమయ్యేందుకు అను కూలమైన విద్యా వాతావరణం కల్పించాల్సిన అవస రాన్ని దృష్టి లో ఉంచుకొని అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలిం చారు.పోటీ పరీక్షలకు సిద్ధమ య్యే విద్యార్థులకు అవసరమైన వసతి,బోధన సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత అధి కారులు సమన్వయంతో చర్య లు తీసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖఅధికారి బిక్షపతి,ఎంపిడిఓ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగాపండుగ సాయన్న 174 వ జయంతి వేడుకలు

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.

తెహెల్కా న్యూస్ భువనగిరి22-10-2026.



కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పండు గ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి,పూలమా లలు సమర్పించి ఘనంగా నివా ళు లర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..పండుగసాయన్న సమాజంలోని పేదలు, బలహీన వర్గాల ప్రజల కోసం చేసిన సేవ లు చిరస్మరణీయమని పేర్కొన్నా రు.ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి,సమాజం పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో సమానత్వం,సామా జిక న్యాయం సాధనకు ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా బీసీ సంక్షేమ అధికా రి సుబ్బారెడ్డి,కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, సంబంధి త శాఖల అధికారులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమా లలు వేసిఘనంగా నివాళు లర్పిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబ డిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి,కుల సంఘ నాయకులు,వివిధ శాఖల అధి కారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భగీరథపేట ప్రాజెక్ట్ (PMKSY 2.0)కు చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను అరెస్టు చేసిన ఏసీబీ

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరోతెహెల్కా న్యూస్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భగీరథపేట ప్రాజెక్ట్ (PMKSY 2.0)కు చెందిన ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ సతీష్ రెడ్డి (AO-1) టెక్నికల్ ఆఫీసర్ రాజు (AO-2)లపై ఏసీబీ, వరంగల్ రేంజ్ పరిధిలో క్రిమినల్ దుష్ప్ర వర్తనకు సంబంధించి కేసు (Cr. No. 12/RCO-ACB-WRL/2026, తేదీ: 14.10.2026) నమోదైంది. PMKSY 2.0 పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను ప్రాసెస్ చేయడానికి మరియు మరికొన్ని కొత్త పనులను కేటాయిం చడానికి, నిందితులైన అధికారులు ఒక కాంట్రా క్టరును అక్రమంగా డబ్బులు (లంచం) డిమాండ్ చేశారనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. తాము అడిగినంత డబ్బు చెల్లించకపోతే, పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రాసెస్ చేయబోమని మరియు తదుపరి పనులను కేటాయించబోమని సదరు అధికారులు కాంట్రాక్టరును బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొ న్నారు. ఫిర్యాదుదారు అందించిన సమాచారం మరియు ఏసీబీ జరిపిన విచారణ ప్రకారం, నింది తులు సూచించిన వివిధ బ్యాంక్ ఖాతాలు/యూపీఐ (UPI) ఖాతాల్లోకి మొత్తం రూ. 39,17,000/- నగదు బదిలీ చేయబడింది. ఈ ఆరోపణలకు మద్దతుగా ఫిర్యాదుదారు బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను వాట్సాప్ చాట్ రికార్డులను కూడా సమర్పించారు. అంతేకాకుండా, అదనపు పనులకు సంబంధించిన కొలతలను నమోదు చేయడానికి మరియు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రాసెస్ చేయడానికి, ఏడవ బిల్లుకు సంబంధించిన మొత్తంలో అదనంగా 25% వాటాను ఏఓ-1 (AO-1) డిమాండ్ చేశారు. రికార్డుల్లో ఉన్న ఆధారాలు సమర్థ అధికారి ఇచ్చిన అనుమతి మేరకు, అవినీతి నిరోధక చట్టం, 1988 (2018లో సవరించబడినది) లోని సెక్షన్లు 7(a), 7(ఎ),13(1)(ఎ) లతో పాటు సెక్షన్ 13(2) కింద కేసు నమోదు చేయబడింది. నిందితులైన అధికా రులు---ఏఓ-1 (AO-1) సతీష్ రెడ్డి మరియు ఏఓ-2 (AO-2) రాజు---లను వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారులు 22.10.2026న అరెస్టు చేశారు. వీరిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం వరంగల్‌లోని ఎస్‌పీఈ & ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతోంది.

సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్-ఫ్రీ నంబర్)

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ 1064ను సంప్రదిం చవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB) మరియు ఎక్స్ (గతంలో ట్విట్టర్ - TelanganaACB) ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి వీలుగా, అన్ని ప్రభుత్వ కార్యాల యాల్లో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) ప్రదర్శించబడింది. ఫిర్యాదుదారుని పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. పి.ఆర్.ఓ (PRO),అవినీతి నిరోధక బ్యూరో (ACB), తెలంగాణ, హైదరాబాద్.

ఎల్ నినో ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ భాస్కర్ రావు



తెహెల్కా న్యూస్ భువనగిరి22-10-2026.

యాదగిరిగుట్ట మండలం మహ బూబ్ పేట గ్రామంలో ప్రారంభిం చిన ఎల్.నీ.నో ప్రత్యేక గ్రామ సభ జరుగుతుండగా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, గ్రామసభ యొక్క ముఖ్య ఉద్దేశా లను అనగా రెండవ పంట వేసు కోవద్దని,బిబిజి రాంజీ పథకంలో భాగంగా ప్రతి వెజ్ సీకర్ కి 125 పని దినాలు కల్పించబడుచున్న దని,కల్పించబడిన 175 పనుల నుండి మహబూబ్ పేట గ్రామా నికి సంబంధించిన పనులు ఎంచుకొని అత్యధికంగా వేజ్ పనులు చేసినట్లయితే దానికి అనుగుణంగా 40% మెటీరియల్ కాంపోనెంట్ పనులుమనగ్రామం లో చేసుకోవచ్చని ప్రజలకు వివ రించారు. ఇట్టి కార్యక్రమానికి సునీల్ కు మార్ మండల ప్రత్యేక అధికారి, నవీన్ కుమార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి,గణేష్ నాయ క్,మండల తాసిల్దార్,శ్రీనివాస రెడ్డి,మండల పంచాయత్ అధి కారి,జె ప్రజ్ఞ,ఏఈ మిషన్ భగీర థ,జయ ఏఈఈ ఇరిగేషన్,నర సయ్య ఏపీఓ,వెంకటేశ్వర్లు ఏపీ ఎం,పంచాయతీ కార్యదర్శి రమే ష్ గ్రామ సర్పంచ్ రమేష్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రజలు హాజరైనారు.

సిపిఎం సీనియర్ నాయకులు వెంకటాచారి మృతి

నడిగూడెం , అక్టోబర్ 22 తెహెల్కా న్యూస్



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు ఉరి మల్ల వెంకటాచారి గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై వైద్యం పొందుతూ గురువారం మృతి చెందారు ఆయన మృతి పట్ల సిపిఎం గ్రామ శాఖ, నడిగూ డెం మండల కమిటీ , జానీ మియా, సత్యనారాయణ, వెంకటే శ్వర్లు వీరాంజనేయులు ,శ్రీనివాస్ సుధాకర్ రెడ్డి, సీతారాంరెడ్డి , ప్రతిబాబు , సైది హుస్సేన్ , సంతాపం తెలిపి నివాళులర్పించారు.

మూసాపేట్ ముదిరాజ్ సంగమ్ వారు ఏర్పాటు చేసిన పండుగ సాయన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణా బీసీ వికాస్ సమితి నాయకులు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 22

విప్లవ వీరుడు పండుగ సాయన్న జయంతి కార్యక్రమం మూసాపేట్ ముదిరాజ్ సంగమ్ వారు మూసాపేట్ చౌరస్తావద్ద ఏర్పాటు చేయడం జరిగింది, సాయన్న జయంతి కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణా బీసీ వికాస్ సమితి అధ్యక్షులు భాశెట్టి నర్సింగరావు, నాయకులు అంబటి శ్రీనివాస్, పిట్ల మనోహర్, బీసీ వికాస్ సమితి సైబారాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చిలక ప్రకాష్ ముదిరాజ్, మానవ సేవా మాధవ సేవా అధ్యక్షులు గోకర్ల లక్ష్మి నారాయణ, పండుగ రాజు, పండుగ రేణుక, పండుగ వెంకటేష్, విష్ణు ముదిరాజ్, రమేశముదిరాజ్, యాదిలాల్, బంగారయ్య, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. నర్సింగరావు మాట్లాడుతూ పండుగ సాయన్న నిజం నిరంకుశం కు ఎదురోద్డి ప్రజల పక్షణ నిలబడి నా గొప్ప వీరుడని, దొరలను, పెత్తనదారులను, ప్రజలని హింసించిన, వారిని దోచి పేదలకు పంచిన గొప్ప వీరుడని తెలిపారు.

హైదరాబాద్‌లో నారెడ్కో ప్రాపర్టీ షో - అక్టోబర్ 30 నుంచి

హైదరాబాద్ తెహెల్కా న్యూస్:



నారెడ్కో తెలంగాణ ఆధ్వర్యం లో 16వ ప్రాపర్టీ షో అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు హైటెక్స్‌లో జరగనుంది. ఐటీ, జీసీ విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధితో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మంచి ఊపు కొనసాగుతున్న తరుణంలో ఈ షో నిర్వహిస్తున్నారు. డెవలపర్లు, బ్యాంకులు, పరిశ్రమ వర్గాలు పాల్గొనను న్నాయి. వివిధ విభాగాల ప్రాజెక్టులు, ఫైనాన్సింగ్ సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంటుంది. ప్రకటన కార్యక్రమంలో నారెడ్కో తెలంగాణ ప్రెసిడెంట్ కె. శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్. వేంకటేశ్వరరావు, ట్రెజరర్ కొండల సుధాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు కాళీ ప్రసాద్ దామెర, కె. గోపాలకృష్ణ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లాటరీ పద్ధతిలోనే కొనసాగించాలి

-తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీ.పి.గౌతమ్ ని కలిసి వినతిపత్రం అందజేసిన -- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు

ఎల్బీనగర్,అక్టోబర్ 22తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో అవకత వకలను అరికట్టి పారదర్శకంగా లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరుతూ హైదరా బాద్ మహా నగర పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులు గురువారం తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీ.పి.గౌతమ్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఎల్బీనగర్,కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజ్ గిరి, ఉప్పల్, మహేశ్వరం,అ ంబట్ పేట నియోజకవర్గాల శాసనసభ్యులు ఆయా ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో చోటు చేసుకున్న అక్రమాలను వీపీ గౌతమ్ దృష్టికి తీసుకెళ్లారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో నిజమైన పేదలకు కాకుండా మంత్రులు,అధికారుల సిఫారసుల ఆధారంగా ఎలాంటి లాటరీ పద్ధతి లేకుండా ఇష్టరాజ్యంగా కేటాయిస్తున్నా విషయం ఆధారాలతో చూపించారు. అదేవిధంగా నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇష్టరాజ్యానికి ఇంది రమ్మ కమిటీలకు ఎంపిక ప్రక్రియను వదిలివేయడం ద్వారా నిజమైన పేదలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు.నిజమైన పేదలకు దక్కాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అక్రమార్కులకు,అడ్డదారిలో కేటాయిం పులు జరిపితే సహించేది లేదని గత ప్రభుత్వ హయాంలో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో సెక్రటేరియట్ ముట్టడిస్తామని ఎల్బీనగర్శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి హెచ్చరించారు.కార్యక్రమలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద, లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్,మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,44,380	10gms
22 kt	₹	1,32,350	10gms
SILVER	₹	2,08,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

జనగామ ప్రజలే మా బలం

-ప్రజాధనాన్ని కాపాడటమే మా లక్ష్యం

-బతుకమ్మ, దసరా ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

-మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్

(జనగామ అక్టోబర్22 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



జనగామ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ, దసరా ఉత్సవాలను ప్రజలందరి సహకా రంతో ఘనంగా విజయవంతం చేసిన జనగామ పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.బతుకమ్మ మన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక దసరా ధర్మం, న్యాయం, చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశమని చైర్పర్సన్ పేర్కొన్నారు.ఈ ఉత్సవాల్లో మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు, కళాకారులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, పోలీస్ శాఖకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాధనం ఆదా చేయడం మా బాధ్యత.. అభివృద్ధి చేయడం మా కర్తవ్యం గత ప్రభుత్వ హయాంలో ఈ ఉత్సవాల నిర్వహణకు దాదాపు రూ. 12 లక్షలు ఖర్చు చేసినట్లు సమాచారం ఉందని చైర్పర్సన్ పేర్కొ న్నారు. అయితే, ప్రస్తుత నిర్వహణలో ఖర్చులను తగ్గిస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాల విషయంలో రాజీ పడకుండా సుమారు రూ. 10 లక్షలతో అన్ని వార్డుల్లో అవసరమైన చోట్ల బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో లైటింగ్, డీజే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గతంలో ఎంత ఖర్చు చేశామన్నది మాత్రమే కాదు.. ప్రజాధనాన్ని ఎంత పొదుపుగా, సమర్థవంతంగా వినియోగిం చామన్నదే ముఖ్యం. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూనే ఖర్చులను నియంత్రించడం మా బాధ్యతగా భావిస్తు న్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా, దసరా ఉత్సవాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధిం చిన ఖర్చులను తమ సొంత నిధుల నుంచి భరించినట్లు తెలిపారు. ప్రజల పండుగలను విజయవంతం చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్లామని, ప్రజల ఆనందం, పట్టణ ఐక్యతే తమకు ముఖ్యమని పేర్కొన్నారు. విమర్శలు చేయడం సులువు.. ప్రజలకు ఉపయోగపడే పని చేయడం ముఖ్యం! ఉత్సవాల నిర్వహణపై కొంతమంది వాస్తవాలను పూర్తిగా తెలుసుకోకుండా డబ్బు వృథా చేశారంటూ మాట్లాడటం సరికాదని చైర్పర్సన్ అన్నారు. విమర్శలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని, ఎంత ఖర్చు జరిగింది, ఎక్కడ ఖర్చు జరిగింది, ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడిందనే అంశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మా లక్ష్యం ప్రచారం కోసం ఖర్చు చేయడం కాదు.. ప్రజల కోసం పని చేయడం. రాజకీయ విమర్శల కంటే ప్రజలకు అందించిన సేవలే మా పనితీరుకు నిదర్శనం. జనగామ ప్రజలు వాస్తవాలను గమనించి, ఎవరు ప్రజాధనాన్ని బాధ్యతగా వినియోగిస్తున్నారో, ఎవరు ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నారో ఆలోచించాలని కోరారు. జనగామ పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తమ కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ జనగామ పట్టణాన్ని ఐక్యతకు, అభివృద్ధికి ప్రతీకగా నిలిపేం దుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన పోలీస్ శాఖ వారికి మా మున్సిపాలిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద పండుగల సాయన్న జయం తి వేడుక



తెహెల్కా న్యూస్ భువనగిరి22-10-2026.

పట్టణంలో పండుగల సాయన్న జయంతిఅధికారికంగాప్రభుత్వం జరుగుతున్న సందర్భంగా పట్ట ణంలోని అమరవీరుల స్థూపం దగ్గర భువనగిరి పట్టణ శాఖ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయ న్నకు ఘనంగా నివాళులుఅర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామాల నుంచి భువనగిరి పట్ట ణం నుంచి ముదిరాజు నాయకు లు పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకు లు పెంట నరసింహ ముదిరాజ్ జిల్లానాయకులు కొలుపుల హరి నాథ్ కుక్క దువు సోమయ్య సాదు విజయకుమార్ ఎనబో యిన ఆంజనేయులు కొలుపుల అమరేందర్ గోరింకల శివశంకర్ ఇటబోయిన గోపాల్ ఈర్లకృష్ణ సర్పంచ్ భువనగిరి పట్టణ అధ్య క్షులు ఎనబోయిన జహంగీర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ నాయకులు బిస్కుంట్ల సత్యనా రాయణ మొలకల సత్య నారాయణ కౌన్సిలర్స్ గుర్రాల శ్రీనివాస్ తుమ్మల నాగేష్ జంగిటి వినోద్,ఉడత భాస్కర్,మాటూరి అశోక్,పిట్టల బాలరాజు,భగత్, చాగంటి నరసింహ,సిద్దెంకి కోట య్య,పిట్టల రాములు,కస్తూరి పండు ఎనబోయిన సత్యనారా యణ విజయ్ కుమార్ జిన్నా కృష్ణ భీమరి నరసింహ,గుర్రాల శివ,కనక బాల రాజు గుర్రాల మల్లేష్ ఏలూరు బిక్షపతి కొలు పుల నాగరాజు ఎనబోయిన చంద్రశేఖర్ శివ ఆవుల వినోద్, కాలభైరవ ముదిరాజ్ నాయకు లు పాల్గొన్నారు.

భువనగిరిలో ఘనంగా ప్రారంభం అయిన ఉర్సు ఉత్సవాలు.

దర్గా హజ్రత్ సిరాజ్ ఉద్దిన్ ఔలియ ఖాద్రీ గంధం ఊరేగింపు



తెహెల్కా న్యూస్ భువనగిరి 22-10-2026.

పట్టణంలోని స్థానిక మెమన్, గంజ్ మస్జిద్ ఆవరణ లొ గల దర్గా హజరత్ సిరాజ్ ఉద్దీన్ ఔలి యా ఖాద్రీ,ఉర్సు ఉత్సవాలు దర్గా ముత వల్లి అమీన్ మెమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. సాయంత్రం 6,గంటలకు ప్రత్యేక ప్రార్థనలు భక్తి శ్రద్ధ లతో నాతె షరీఫ్,పఠిస్తు గంధం ఊరేగింపు భక్తుల,నడుమ బయలు దేరి దర్గా లొ ప్రవేశించింది.అనంతరం దర్గా వద్ద పూల చాదర్, సమర్పిం చి ప్రత్యేక ప్రార్థననలు నిర్వహిం చడం జరిగింది. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దర్గా కమెటి సభ్యులు హనీఫ్ మెమన్ ఖాజా బషీరోద్దీన్ యూసుఫ్ సేట్ ఇబ్ర హీం బియబాని అఫ్జల్ బియా బాని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షరీఫ్ భాయ్,మొ యిన్ నజీర్,ఎండీ సజ్జద్ మైమ న్ వక్స్ ప్రొటెక్షన్ కమిటీ యాదా ద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

అంజనీలో వృద్ధురాలి ఇంట్లో దోపిడీ.. నిందితుడి అరెస్ట్

-సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో కేసు ఛేదించిన పోలీసులు

తెహెల్కా న్యూస్ అక్టోబర్ 22 కామారెడ్డి ప్రతినిధి:



కామారెడ్డి జిల్లా పెద్దకొడపగల్ మండలం అంజనీ గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలి ఇంట్లోకి చొరబడి ఆమెపై దాడి చేసి దోపిడీకి యత్నించిన నిందితుడిని పెద్దకొడపగల్ పోలీసులు అరెస్టు చేశారు. సీసీ కెమెరాల దృశ్యాలు, స్థానిక సమాచారం, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు. అతను ఉపయోగించిన మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకున్నారు. పెద్దకొడపగల్ ఎస్హెచ్ఓ జి. అరుణ్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 30న రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో అంజనీ గ్రామానికి చెందిన 60 ఏళ్ల బేగరి బాలవ్వ ఇంట్లోకి ఎగ్గడి నవీన్ కుమార్ చొరబడ్డాడు. ఇంట్లోని విద్యుత్ బల్బును తొలగించి, వృద్ధురాలి నోరు చేతితో మూసి, ఆమె మెడలో ఉన్న పసుపు తాడును బంగారు గొలుసుగా భావించి కత్తెరతో కత్తిరించాడు. అయితే వృద్ధురాలు ధైర్యంగా ప్రతిఘటించి నిందితుడి చేతిని కొరకడంతో పాటు అతని చేతిలోని కత్తెరను లాక్కుంది. దీంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితు రాలి ఫిర్యాదు మేరకు పెద్దకొడపగల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బాన్సు వాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి పర్యవేక్షణలో, బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ జి. అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు పరారయ్యే సమయంలో అతని టీ షర్టు ఇంటి సమీపంలోని ఇనుప కంచెకు తగిలి అక్కడే ఉండిపోవడం పోలీసులకు కీలక ఆధారంగా మా రింది. ఈ ఆధారంతో పాటు సీసీ కెమెరాల దృశ్యాలు, స్థానికంగా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి నిందితుడిని గుర్తించారు. ఈ క్రమంలో అక్టోబర్ 22న అంజనీ గేటు వద్ద ఎగ్గడి నవీన్ కుమార్ (27)ను అదుపులోకి తీసుకున్నారు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం కంచుమహల్ గ్రామానికి చెందిన నవీన్ కుమార్ హైదరాబాద్లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో అంజనీ గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న తన పెద్దమ్మ బేగరి బాలవ్వ ఇంట్లోకి చొరబడి దోపిడీకి యత్నించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మోటార్ సైకిల్ స్వాధీనం నిందితుడు ఉపయోగించిన మోటార్ సైకిల్ను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. ఈ కేసును ఛేదించి నిందితుడిని పట్టుకో వడంలో కృషి చేసిన ఎస్ఐ జి. అరుణ్ కుమార్తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు. ఒంటరిగా నివసించే వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని, అనుమా నాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఏదైనా నేరం జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల స న్నాహక టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొ న్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ భువనగిరి22-10-2026.



ఉమ్మడివరంగల్--నల్లగొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కలకు సంబంధించి ఈ రోజు నిర్వహించిన టెలికా న్ఫరెన్స్‌లో భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వవిప్ ఆలేరుఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఓట రు నమోదు ప్రక్రియపై ప్రధానం గా చర్చించారు. అర్హులైన పట్టభ ద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పిం చాలని, నమోదుప్రక్రియను విస్తృ తంగా చేపట్టేందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అర్హులై న పట్టభద్రులకు నమోదు ప్రక్రియ పై అవసరమైన సమాచారం అం దిస్తూ,వారు ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని సమావేశంలో చర్చించారు.

గురుదత్తసాయి వృద్ధాశ్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

-కొత్తగూడెంలో అన్నదానం, పండ్ల పంపిణీ

తెహెల్కా న్యూస్,అక్టోబర్ 22 మిర్యాలగూడ:



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ యంపిటీసీ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో గ్రామంలోని గురు దత్త సాయి వృద్ధాశ్రమంలో మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు ఋషిశ్వర్ రెడ్డి, కడెం జగన్, కడియం పద్మ, ఆకారపు రాంబాబు, వెంకన్న గౌడ్, సైదులు, జన్నపాల ప్రకాశం, బాబు, సతీష్, ఏసు, 9వ వార్డు సభ్యురాలు పరంగి శైలజ మధుతో పాటు పలువురు మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు యజమాని హక్కులు కల్పించాలి

-తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సర్వగల రవీందర్ మాదిగ

తెహెల్కా న్యూస్ అక్టోబర్ 22 కామారెడ్డి ప్రతినిధి:

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని పెద్ద కొడప్పగల్ మండల పరిధిలో అసైన్డ్ భూములపై రైతులకు యజమాని హక్కులు కల్పించి, హక్కు పత్రాలు అందజేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సర్వగల రవీందర్ మాదిగ కోరారు. ఈ మేరకు మండల తహసీల్దార్ రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాదిగ మాట్లాడుతూ పెద్ద కొడప్పగల్ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న వారికి యజమాని హక్కులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాల ద్వారా మాదిగలతో పాటు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్, యువ వికాసం, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులతో పాటు ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మాదిగలకు ఇందిరమ్మ ఇళ్లలో ప్రత్యేక కోటా కల్పించాలి ఆర్థికంగా వెనుకబడిన మాదిగ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించి, ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఇంటి నిర్మాణ ఆర్థిక సాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రాబోయే తరాలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. వినతిపత్రంపై తహసీల్దార్ రాజశేఖర్ సానుకూలంగా స్పందించారని రవీందర్ మాదిగ తెలిపారు. తన పరిధిలో సాధ్యమైనంత మేర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జై బలరాం, యువసేన జిల్లా అధ్యక్షుడు రాజు, సీనియర్ నాయకులు పీరయ్య, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పొందుర్తిలో అభివృద్ధి పనుల పరిశీలన

-పనులు నాణ్యతతో చేపట్టి గడువులోగా పూర్తి చేయాలి: ఎంపీడీవో బి. సూర్యాజీ



తెహెల్కాన్యూస్అక్టోబర్ 22 రాజంపేట/కామారెడ్డి ప్రతినిధి:

కామారెడ్డి జిల్లా రాజంపేట మండల పరిధిలోని పొందుర్తి గ్రామ పంచాయతీలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. సూర్యాజీ పర్యటించి, గ్రామంలో వివిధ ప్రభుత్వ పథకాల కింద చేపడు తున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపడుతున్న వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతల నిర్మాణ పనులతో పాటు ఇతర అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పనులను నాణ్యతా ప్రమా ణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో దశ కింద మంజూరైన గృహాలకు సంబంధించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. గృహ నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు ప్రారంభించి, నిర్ణీత దశల ప్రకారం పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో నిర్మిస్తున్న గ్రామ సంస్థ సహాయకుల భవన నిర్మాణ పనులను పరిశీలించి, వాటి పురోగతిని సమీక్షించారు. గ్రామంలో చేపడు తున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గురుగుల బాబు, ఉపసర్పంచ్ గోవిందపురం యశోద, పంచాయతీ కార్యదర్శి అల్లాడి రమేశ్, సాంకేతిక సహాయకుడు రాజు, క్షేత్ర సహాయకుడు శ్యామయ్య, కరోబారులు, గ్రామ ప్రజలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలి

-నీటి లభ్యతను బట్టి పంటలు ఎంచుకోవాలి..

ప్రతి నీటి బొట్టును సంరక్షించాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 22 కామారెడ్డి ప్రతినిధి:

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని, నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంట లను ఎంచుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ ప్రతి నీటి బొట్టును సంరక్షిం చాలని కోరారు. గురువారం సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలోని రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వ హించిన దృశ్య మాధ్యమ సమావేశంలో కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు, పత్తి మార్కెటింగ్, కనీస మద్దతు ధరలపై రైతులకు అవగాహన కల్పిం చాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, మార్కెటింగ్ విధానాలు, మద్దతు ధరల వివరాలను రైతులకు తెలియజేయాలని ఆదేశిం చారు. అనంతరం రైతు నేస్తం కార్యక్రమం, ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ జిల్లాలో వర్షపాతం తక్కువగా నమోదవు తోందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలమట్టం సుమారు నాలుగు నుంచి ఐదు మీటర్ల మేర తగ్గిందని పేర్కొన్నారు. సదాశివనగర్, పెద్దకొ డప్గల్, మహమ్మద్‌నగర్ మండలాల్లో వర్షపాతం లోటుతో పాటి వాతావరణ పరిస్థితులు నెలకొ న్నాయని వివరించారు. ప్రత్యామ్నాయ పంటలతో నష్టాలను నివారించాలి రాబోయే ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు నీటి నిర్వహణ పరంగా కీలకమని కలెక్టర్ తెలిపారు. నిజాంసాగర్ ఆయకట్టుతో పాటు చెరువులు, ఇతర నీటి వనరుల్లో నీటి లభ్యతను అంచనా వేసుకొని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రాబోయే యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను బట్టి వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, జొన్న, మొక్కజొన్న, శనగ, కంది, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. భూమి స్వభావం, నేల పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుతో ఆర్థిక నష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టాలి ప్రతి ఇంటి వద్ద, ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతలు, భూగర్భ జలాల పున రుద్ధరణ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షిం చడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. నేల ఆరోగ్యంతో సాగు ఖర్చులు తగ్గిం చాలి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసారాన్ని పెంపొందించడం, రసాయన ఎరువులు, పురుగు మందుల అధిక వినియోగాన్ని తగ్గించడంపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియో గించడం, పంట మార్పిడి విధానాన్ని పాటించడం, పంట వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని వివరించారు. ఉద్యాన పంటలతో అదనపు ఆదాయం రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఆయిల్‌పామ్, కూరగా యలు తదితర ఉద్యాన పంటల సాగును పరిశీలిం చాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ, నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, తహసీల్దార్, మార్కెటింగ్ అధికారి రమ్య, సత్యనారాయణ, ఎంపీడీవో, ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

88 ఏళ్ల వృద్ధురాలిపై దాడి చేసి దోపిడీ

-సాంకేతిక ఆధారాలతో నిందితుడి గుర్తింపు

మాచారెడ్డి పోలీసుల చాకచక్యం





తెహెల్కా న్యూస్ అక్టోబర్ 22 కామారెడ్డి ప్రతినిధి:

కామారెడ్డి జిల్లాలో 88 ఏళ్ల వృద్ధురాలిని మాయమాటలతో నమ్మించి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, బెదిరించి దాడి చేసి ఆభరణాలు, నగదు దోపిడీ చేసిన నిందితుడిని మాచారెడ్డి పోలీసులు అరెస్టు చేశారు. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాల దృశ్యాల సహాయంతో నిందితుడిని గుర్తించి కేసును ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 21న మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో గజ్జనాయక్ తండాకు చెందిన ఆగుళ్ల ఈరమ్మ (88) మాచారెడ్డి చౌరస్తాలోని కల్లు దుకాణం వద్ద నుంచి ఇంటికి తిరిగి వెళ్తుండగా, గుర్తుతెలియని వ్యక్తి చెట్టు కొమ్మ చూపిస్తానని నమ్మించి ఆమెను ఆటోలో ఎక్కించుకున్నాడు. అనంతరం చుక్కాపూర్ గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బెదిరించి, చేతులతో దాడి చేసి ఆమె వద్ద ఉన్న వెండి కడియాలు, ఒక గ్రాము బంగారు ముక్కుపుడకతో పాటు సంచిలోని కొంత నగదును బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో, కామారెడ్డి గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, మాచారెడ్డి ఎస్ఐ కె. విజయ్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నేరం జరిగిన ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి, సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించారు. ఈ క్రమంలో అక్టోబర్ 22న రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఆలకుంట అలియాస్ దండుగుల సాయులు (34), చంద్రయ్య కుమారుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిందితుడు వ్యక్తిగత ఖర్చులకు డబ్బులు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకుని దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నాలుగు వెండి కడియాలు స్వాధీనం నిందితుడి నుంచి నాలుగు వెండి కడియాలను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. కేసును సాంకేతిక ఆధారాలతో త్వరితగతిన ఛేదించి నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ కె. విజయ్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు. వృద్ధులు, ఒంటరిగా సంచరించే వ్యక్తుల భద్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల రక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

బిజినెస్

అమెజాన్ ఉన్నతాధికారిపై రేప్ ఆరోపణలు.. ఫిర్యాదు చేసిన ఉద్యోగినిని మౌనంగా ఉండాలని కంపెనీ ఒత్తిడి?



అంతర్జాతీయ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌పై ఓ ఉద్యోగిని సంచలన ఆరోపణలు చేశారు. సంస్థలో ఉన్నత హోదాలో పనిచేస్తున్న అధికారి తనపై అత్యాచారానికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. దీనిపై కంపెనీకి తెలియజేసినా సమగ్ర విచారణ జరపలేదని, ఘటన గురించి బయట మాట్లాడకుండా తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపిస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్, సియాటిల్ టైమ్స్ వార్తా కథనాలు ప్రచురించాయి.అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్)లో మార్కెటింగ్, ఆపరేషన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న లారా డాన్‌బోమ్ ఈ దావా వేశారు. 2023 అక్టోబరు 27న పని నిమిత్తం న్యూయార్క్ వెళ్లిన సమయంలో సంస్థలో ఉన్నతాధికారిగా పనిచేస్తున్న మైకెలాంజెలో సిమోంటే తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సిమోంటే మాడ్రిడ్‌లో పనిచేస్తున్న అడ్వర్టైజ్‌మెంట్ విభాగం అధికారి అని పేర్కొన్నారు. దావాలో పేర్కొన్న వివరాల ప్రకారం.. లారా, సిమోంటే సహా పలువురు సహోద్యోగులు న్యూయార్క్‌లో అమెజాన్ నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడి నుంచి కరావోకే బార్‌లకు వెళ్లారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఖర్చులను కంపెనీయే భరించింది. ఆ పర్యటనలోనే తనపై అత్యాచారం జరిగిందని లారా ఆరోపించారు. ఘటనపై ఫిర్యాదు చేసిన తర్వాత అమెజాన్ తనకు సరైన న్యాయం చేయలేదని లారా పేర్కొన్నారు. ఆరోపణల గురించి ఆఫీసులో మాట్లాడకూడదని చెప్పడంతో పాటు, తాను ఆరోపించిన అధికారితో వృత్తిపరమైన సంబంధాలు కొనసాగించాల్సిన పరిస్థితి కల్పించారని దావాలో తెలిపారు. దీనివల్ల ఆఫీసులో తనకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయని ఆరోపించారు.

దీపావళికి ఫోన్‌పే భరోసా.. రూ. 11 ప్రీమియంతో బీమా.. రూ. 25,000 వరకు కవరేజ్!

పండుగల సీజన్, ముఖ్యంగా దీపావళి సమీపిస్తున్న వేళ, ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే వినియోగదారులకు భద్రత కల్పించేందుకు ఒక ప్రత్యేకమైన పాలసీని మళ్లీ అందుబాటులోకి తెచ్చింది. టపాసుల వల్ల జరిగే ప్రమాదాల నుంచి ఆర్థిక రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన 'ఫైర్‌క్రాకర్ ఇన్సూరెన్స్'ను వరుసగా మూడో ఏడాది కూడా అందిస్తున్నట్లు నేడు ప్రకటించింది. కేవలం రూ. 11 వంటి తక్కువ ప్రీమియంతో ప్రారంభమయ్యే ఈ పాలసీ, అనుకోని ప్రమాదం జరిగినప్పుడు రూ. 25,000 వరకు వైద్య కవరేజ్‌ను అందిస్తుంది. దీపావళి వేడుకల్లో ప్రజలు ఎలాంటి ఆందోళన లేకుండా ఆనందంగా పాల్గొనేందుకు ఈ పాలసీ దోహదపడుతుందని ఫోన్‌పే చెబుతోంది. ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో ఈ సీజనల్ మైక్రో-ఇన్సూరెన్స్ పాలసీని అందిస్తున్నారు. పండుగ సమయంలో టపాసుల వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు అయ్యే వైద్య ఖర్చుల భారం నుంచి వినియోగదారులకు ఉపశమనం కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం.



సరళమైన, పారదర్శకమైన నిబంధనలతో ఈ పాలసీని రూపొందించారు.

కుప్పకూలిన చైనా స్టాక్ మార్కెట్లు: 20 శాతం పతనమైన సీఎస్ఐ 300

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న చైనా స్టాక్ మార్కెట్లు ప్రస్తుతం తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఆ దేశ ప్రధాన సూచీ అయిన సీఎస్ఐ 300 గురువారం నాటి ట్రేడింగ్‌లో బేర్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. ఈ ఏడాది జూన్ నెలలో నమోదైన గరిష్ఠ స్థాయి నుంచి ఈ సూచీ ఏకంగా 20 శాతం పతనమవడంతో మదుపరులలో ఆందోళన వ్యక్తమవుతోంది. గత పది వారాలుగా కొనసాగుతున్న అమ్మకాల ఒత్తిడి ప్రస్తుతం మరింత తీవ్రరూపం దాల్చింది. గురువారం నాటి సెషన్‌లో సీఎస్ఐ 300 సూచీ 1.8 శాతం వరకు నష్టపోయింది. ఈ సూచీలో షాంఘై, షెన్‌జెన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో నమోదైన 300 ప్రధాన కంపెనీలు ఉంటాయి. ఇతర కీలక సూచీలు సైతం భారీ నష్టాలను చవిచూశాయి. షాంఘై కంపోజిట్ ఇండెక్స్ 1.48 శాతం క్షీణించి 3,658.03 పాయింట్ల వద్ద ముగియగా, షెన్‌జెన్ కంపోనెంట్ ఇండెక్స్ 2.97 శాతం మేర కుంగిపోయింది. వృద్ధి ఆధారిత కంపెనీల సూచీ అయిన చై-నెక్ట్ ఇండెక్స్ ఏకంగా 4.37 శాతం కుప్పకూలింది. హాంకాంగ్‌కు చెందిన హాంగ్ సెంగ్ సూచీ కూడా 2.9 శాతం నష్టపోయింది. ముఖ్యంగా టెక్నాలజీ రంగ షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.మార్కెట్ వర్గాల విశ్లేషణ ప్రకారం, ఈ భారీ పతనానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి.

1. ఏఐ స్టాక్స్‌పై తగ్గిన ఆసక్తి: ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ (ఏఐ) రంగంపై మొదట్లో నెలకొన్న భారీ అంచనాలు ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయి. అధిక వాల్యుయేషన్లు, కంపెనీల లాభదాయకతపై సందే హాలు తలెత్తడంతో టెక్నాలజీ, సెమీకండక్టర్ షేర్లలో ఇన్వెస్టర్లు విక్రయాలకు మొగ్గు చూపారు.
2. బలహీనమైన దేశీయ వినియోగం: చైనాలో ప్రజల కొనుగోలు శక్తి ఆశించిన స్థాయిలో లేదు. గృహ విని యోగం మందగించడంతో వినియోగదారుల ఆధా రిత కంపెనీలకు మార్కెట్ మద్దతు లభించడం లేదు.
3. ఉద్దీపన ప్యాకేజీపై తగ్గిన అంచనాలు: మూడో త్రైమాసికంలో చైనా ఆర్థిక వ్యవస్థ 4.5 శాతం వృద్ధిని నమోదు చేయడం మదుపరుల అంచనాలను దెబ్బతీ సింది. వృద్ధి రేటు అంచనాల కంటే మెరుగ్గా ఉండ టంతో, ప్రభుత్వం నుంచి భారీ



ఉద్దీపన ప్యాకేజీ వస్తుందన్న ఆశలు సన్నగిల్లాయి. కేవలం పరిమి తమైన, లక్షిత చర్యలకే ప్రభుత్వం మొగ్గు చూపవ చ్చన్న భావన మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీన పరిచింది.

ఇటీవల, ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాటరీ తయారీ సంస్థ కాంటెంపరరీ యాంపెరెక్స్ టెక్నాలజీ లాభాల్లో వృద్ధి మందగించడం కూడా మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. మార్కెట్‌లో పెరుగు తున్న పోటీ, దేశీయంగా ఆటోమొబైల్ విక్రయాలు తగ్గడంతో ఈ సంస్థ పనితీరు నెమ్మదించింది. ఇది ఇతర రంగాల కార్పొరేట్ ఆదాయాలపై కూడా అను మానాలను రేకెత్తించింది.

మార్కెట్ పతనాన్ని అడ్డుకునేందుకు చైనా అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థల ద్వారా షేర్లను కొనుగోలు చేస్తూ మార్కెట్లను స్థిరీకరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ఈ చర్యలు కేవలం తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశీయంగా డిమాండ్ పుంజుకుని, కంపెనీల లాభాలు పెరిగి, ఆర్థిక పునాదులు బలోపేతమైతే తప్ప మదుపరులలో పూర్తిస్థాయి విశ్వాసం తిరిగి రాదని వారు స్పష్టం చేస్తున్నారు.

స్పోర్ట్స్

2027 ప్రపంచకప్‌లో సీనియర్లు.. కోహ్లీ, రోహిత్ భవితవ్యంపై బీసీసీఐ చీఫ్ క్లారిటీ

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 ప్రపంచకప్‌లో ఆడతారా? లేదా? అనే చర్చకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ తెరదించారు. వారిద్దరి ఎంపికకు వయసు ఏమాత్రం అడ్డంకి కాదని స్పష్టం చేశారు. ఆటగాళ్లు పూర్తి ఫిట్‌నెస్‌తో ఉండి, అత్యున్నత స్థాయిలో రాణిస్తున్నంత కాలం జట్టులో కొనసా గుతారని హామీ ఇచ్చారు. గత కొంతకాలంగా జట్టులో వారి స్థానంపై జరుగుతున్న చర్చకు ఈ వ్యాఖ్యలతో ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. 'స్పోర్ట్‌స్టార్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మన్హాస్ మాట్లాడుతూ.. "నా దృష్టిలో, ఎంపికకు ఫిట్‌నెస్, ప్రదర్శన మాత్రమే ప్రామాణికం కావాలి, వయసు కాదు. ఒక ఆటగాడు ఫిట్‌గా ఉండి, దేశం కోసం మ్యాచ్‌లు గెలిపిస్తూ, అద్భుతంగా ఆడుతుంటే, మనం దానిపైనే దృష్టి పెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలతో సీనియర్ ఆటగాళ్ల అభిమానులకు ఊరట లభించిన ట్లయింది. మన్హాస్ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ కోహ్లీ, రోహిత్ ఇటీవలి కాలంలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శిస్తున్నారు. విరాట్ కోహ్లీ ఆడిన చివరి ఐదు వన్డే ఇన్నింగ్స్‌లలో 76.75 సగటుతో 307 పరుగులు సాధించాడు. ఇందులో గత నెల వెస్టిండీస్‌పై సాధించిన అజేయ 139 పరుగుల సెంచరీ కూడా ఉంది. అదే సమయంలో రోహిత్ శర్మ తన ఫామ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాడు. అతను ఆడిన చివరి ఐదు వన్డేల్లో 77.80 సగటుతో 389 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో ఇంగ్లండ్‌పై చేసిన 138 పరుగులు కూడా ఇందులో భాగమే. విరాట్, రోహిత్ వంటి సీనియర్ల అనుభవం యువ



కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందని మన్హాస్ అభిప్రా యపడ్డారు. "శుభ్‌మన్ ఇప్పటికే గుజరాత్ టైటాన్స్‌కు, భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ అనుభవం ప్రపంచకప్‌లో అతనికి కలిసొస్తుంది. జట్టులో విరాట్, హార్దిక్, రోహిత్ వంటి వారు ఉండటం గిల్‌కు కచ్చితంగా ఒక ప్రయోజనం. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ కెప్టెన్‌గా, మరొకరు ఫీల్డింగ్ యూనిట్‌కు నాయకత్వం వహించడం ద్వారా పనిభారాన్ని పంచుకోవచ్చు. గిల్ చాలా సమర్థుడు, సీనియర్లు అతనికి అండగా ఉండటం జట్టుకు మేలు చేస్తుంది" అని మన్హాస్ వివరించారు.

నమన్ ధీర్ విధ్వంసం.. న్యూజిలాండ్‌పై భారత్ సంచలన విజయం

న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో టీమిండియా నాలుగు వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో 226 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఒక దశలో వరుస వికెట్లతో ఒత్తిడిలో పడిన భారత జట్టును చివర్లో నమన్ ధీర్ తన మెరుపు బ్యాటింగ్‌తో గెలుపు తీరాలకు చేర్చాడు. కేవలం 15 బంతుల్లోనే 42 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 1--0 ఆధిక్యంలోకి వెళ్లింది. భారత్ ఛేదనలో ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 5.5 ఓవర్లలోనే 93 పరుగులు జోడించారు. అభిషేక్ 12 బంతుల్లో 29 పరుగులు చేసి మైకేల్ బ్రేస్‌వెల్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత సంజు శాంసన్ 33 బంతుల్లో 67 పరుగులు చేసి మిచెల్ శాంట్నర్ బౌలింగ్‌లో వికెట్ కోల్పోయాడు. తిలక్ వర్మ 11 బంతుల్లో 6 పరుగులు చేసి బ్రేస్‌వెల్‌కు చిక్కగా, ఇషాన్ కిషన్ 3 బంతుల్లో ఒక్క పరుగు చేసి శాంట్నర్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. దీంతో భారత్ 122 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అక్షర్ పటేల్ 14 బంతుల్లో 24 పరుగులు చేసి లాకీ ఫెర్గూసన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ సమయంలో శ్రేయస్ అయ్యర్ కీలకంగా నిలిచి పరుగులు సాధించగా, చివర్లో నమన్ ధీర్ 15 బంతుల్లో 42 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. దాంతో, భారత్ 19.4 ఓవర్లలో 230/6తో లక్ష్యాన్ని ఛేదించింది. అంతకుముందు టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. న్యూజిలాండ్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. ఆ జట్టు ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ 17 బంతుల్లో 24, ఫిన్ అలెన్ 24 బంతుల్లో 45 పరుగులతో వేగంగా ఆడారు. సీఫర్ట్‌ను మయాంక్ యాదవ్ ఔట్



చేయగా, అలెన్‌ను అక్షర్ పటేల్ పెవిలియన్‌కు పంపాడు. డారిల్ మిచెల్ 19 బంతుల్లో 28 పరుగులు చేసి అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత గ్లెన్ ఫిలిప్స్ భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 40 బంతుల్లో 82 పరుగులతో అజేయంగా నిలిచాడు. బెవన్ జాకబ్స్ 16 బంతుల్లో 31 పరుగులు చేశాడు. మైకేల్ బ్రేస్‌వెల్ 6 బంతుల్లో 7 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

భారత్-కివీస్ సిరీస్‌లో కొత్త టెక్నాలజీ డీఆర్ఎస్‌లో తొలిసారిగా 'సోనిక్'



క్రికెట్‌లో అంపైర్ల నిర్ణయాల కచ్చితత్వాన్ని పెంచే దిశగా మరో ముందడుగు పడింది. భారత్, న్యూజిలాండ్ మధ్య గురువారం నుంచి ప్రారంభం కానున్న సిరీస్‌లో అంపైర్ నిర్ణయ సమీక్ష వ్యవస్థ (డీఆర్ఎస్)లో తొలిసారిగా 'సోనిక్' టెక్నాలజీని ఉపయోగించనున్నట్లు న్యూజిలాండ్ క్రికెట్ అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త టెక్నాలజీతో డీఆర్ఎస్ మరింత పటిష్ఠం కానుంది. న్యూజిలాండ్‌కు చెందిన వర్చువల్ ఐ సంస్థ ఈ 'సోనిక్' టెక్నాలజీని రూపొందించింది. ఇది ఒక అత్యాధునిక ఆడియో అనాలిసిస్ టెక్నాలజీ. బ్యాట్‌కు బంతి తగిలిందా లేదా (ఎడ్జ్) అనే విషయాన్ని ధ్వని ఆధారంగా విశ్లేషించి థర్డ్ అంపైర్‌కు స్పష్టమైన సమాచారం అందిస్తుంది. దీనివల్ల అత్యంత వివాదాస్పదమైన క్యాచ్‌ల విషయంలోనూ కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడం సులభతరం అవుతుంది. ఇప్పటికే బాల్-ట్రాకింగ్ టెక్నాలజీతో ఐసీసీ గుర్తింపు పొందిన వర్చువల్ ఐ సంస్థ, ఇప్పుడు ఈ ఎడ్జ్-డిటెక్షన్ టెక్నాలజీతో పూర్తిస్థాయి డీఆర్ఎస్ సేవలను అందించనుంది. ఈ టెక్నాలజీకి ఆమోదం లభించే ముందు విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)తో సంప్రదింపులు జరిపి, స్వతంత్ర సంస్థలతో దీని పనితీరును అంచనా వేయించారు. ఈ ప్రక్రియకు బీసీసీఐ కూడా పూర్తి మద్దతు తెలిపిందని న్యూజిలాండ్ క్రికెట్ వెల్లడించింది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీని ఇతర సిరీస్‌లలో వాడాలంటే ఐసీసీ అక్రిడిటేషన్, అనుమతులు తప్పనిసరి.

తెలుగు, తమిళ, హిందీ భాషల్లో తెరకెక్కనున్న దేవరపల్లి ప్రొడక్షన్స్ నూతన చిత్రం!

-తెలుగు, తమిళ, హిందీ భాషల్లో తెరకెక్కనున్న దేవరపల్లి ప్రొడక్షన్స్ నూతన చిత్రం!

-శారధి స్టూడియోస్‌లో ఘనంగా ప్రొడక్షన్ నంబర్--1 ముహూర్తం

క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న దేవరపల్లి ప్రొడక్షన్స్ నూతన చిత్రం ప్రొడక్షన్ నంబర్--1 ముహూర్త కార్యక్రమం శారధి స్టూడియోస్‌లో ఘనంగా జరిగింది. వల్లాల రమేష్ యాదవ్ సమర్పణలో, వెంకట్ యాదవ్, అఖిల్ దేవరపల్లి నిర్మాతలుగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రివ్యూ స్టార్ కాళీ చరణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆకాశ్, శ్రుతి హీరోహీరోయిన్లుగా పరిచయం కాబోతున్నారు. ఉత్కంఠభరితమైన సన్నివేశాలు, ఆసక్తికరమైన మలుపులతో కూడిన క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని మూడు భాషల్లో రూపొందిస్తూ, విస్తృత స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమాను సింగిల్ షెడ్యూల్‌లో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా భాస్కర్, సంగీత దర్శకుడిగా రఘు కుంచె, మాటల రచయితగా మరుధూరి రాజా, ఎడిటర్‌గా నందమూరి హరి, ఫైట్ మాస్టర్‌గా శ్రీకాంత్ పనిచేస్తున్నారు. కొత్త నటీనటులను పరిచయం చేస్తూ, విభిన్నమైన కథాంశంతో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో తెరకెక్కనున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.





త్వరలోనే సినిమా షూటింగ్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు.మూడు భాషల్లో క్రైమ్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్న దేవరపల్లి ప్రొడక్షన్స్ చిత్రం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

వెంకటేశ్ కోసం 'ఏమో ఏమో ఇది' వాయిదా.. కొత్త రిలీజ్ డేట్ త్వరలో!

టాలీవుడ్‌లో మరో సినిమా విడుదల వాయిదా పడింది. ప్రీతి ముకుందన్, రోషన్ మేకా జంటగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ చిత్రం 'ఏమో ఏమో ఇది' విడుదల తేదీ మారింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 30న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అయితే, అదే రోజున వెంకటేశ్ నటించిన 'ఆదర్శ కుటుంబం హౌస్ నంబర్: 47' విడుదల కానుండటంతో 'ఏమో ఏమో ఇది' చిత్రబృందం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని దర్శకుడు శైలేష్ కొలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. నటుడు వెంకటేశ్ తమ అందరి హృదయాల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఆయన నటించిన 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్ 30న విడుదలవుతున్న నేపథ్యంలో తమ సినిమా కొత్త తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తుందని తెలిపారు. కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. అప్పటివరకు సినిమా పాటలను ఆస్వాదించాలని అభిమానులను కోరారు. మరిన్ని మధురమైన పాటలు రానున్నాయని వెల్లడించారు. శైలేష్ కొలను ప్రకటనపై 'ఆదర్శ కుటుంబం' కథానాయిక శ్రీనిధి శెట్టి స్పందించారు. 'ఏమో ఏమో ఇది' చిత్రబృందానికి ప్రేమాభిమానాలు తెలియజేస్తూ, సినిమా కోసం ఎదురుచూస్తున్నానని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మరోవైపు, వెంకటేశ్, శ్రీనిధి శెట్టి జంటగా నటిస్తున్న 'ఆదర్శ కుటుంబం హౌస్ నంబర్: 47' చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను తొలుత అక్టోబర్ 2న విడుదల చేయాలని భావించారు. ఆ తర్వాత అక్టోబర్ 9కి వాయిదా వేశారు. తాజాగా అక్టోబర్ 30న విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ ప్రకటించింది.



'నా వైఫ్ మిస్సింగ్' (ఆహా) మూవీ రివ్యూ!

వరుణ్ సందేశ్ – శ్వేతాబసు ప్రసాద్ కెరియర్లో చెప్పుకోదగిన సినిమాగా 'కొత్త బంగారు లోకం' కనిపిస్తుంది. అప్పట్లో యూత్ ను ఒక ఊపు ఊపేసిన సినిమా ఇది. అలాంటి ఆ సినిమా తరువాత, ఇద్దరూ ఎవరి ప్రాజెక్టులతో వాళ్లు ముందుకు వెళ్లారు. చాలా గ్యాప్ తరువాత ఈ ఇద్దరూ కలిసి చేసిన సినిమాగా 'నా వైఫ్ మిస్సింగ్' కనిపిస్తుంది. స్వాతిప్రకాశ్ మంత్రి ప్రగడ దర్శకత్వం వహించిన ఈ సినిమా, 'ఆహా'లో నేరుగా ఈ రోజు (అక్టోబర్ 22)వ తేదీన విడుదలైంది. 'బాలు' (వరుణ్ సందేశ్) 'అమలాపురం'లోని ఒక బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తుంటాడు. ఒక రోజున బ్యాంక్ కి వచ్చిన 'స్వప్న' (శ్వేతాబసూ ప్రసాద్)ను చూసి మనసు పారేసుకుంటాడు. పేరెంట్స్ ఏర్పాటు చేసిన పెళ్లిచూపులలో ఎదురుగా స్వప్న వచ్చి కూర్చునేసరికి అతను షాక్ అవుతాడు. అయితే అతని ఆనందాన్ని పటాపంచలు చేస్తూ, తాను 'వర్జిన్' కాదని స్వప్న తేల్చిచెబుతుంది. తనకి 'అబన్' అనే బాయ్ ఫ్రెండ్ ఉన్నాడని అంటుంది. అయినా 'బాలు' ఆమెనే చేసుకుంటాడు. తన పరిస్థితిని తల్లిదండ్రులు .. బాలూ అర్థం చేసుకోకపోవడం పట్ల స్వప్న అసహనంతో ఉంటుంది. ఫస్టు నైట్ బాలూని దూరం పెడుతుంది. తాను తన బాయ్ ఫ్రెండ్ తో వెళ్లిపోవాలని అనుకుంటున్నట్టుగా చెబుతుంది. తనంటే ఇష్టం లేనట్టుగా తన తల్లిదండ్రుల ముందు నటించమని అంటుంది. ఆమె చెప్పినట్టుగానే చేసి, అత్తమామలకి తనపైనే అనుమానం కలిగేలా చేస్తాడు బాలు. ఆమె తాను ఇష్టపడిన వ్యక్తితో వెళ్లిపోవడానికి అంగీకరిస్తాడు. అయితే ఒకరోజున స్వప్నను గుడికి తీసుకువెళతాడు బాలు. ఆమె అక్కడి నుంచే అదృశ్యమవుతుంది. దాంతో అతను పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేస్తాడు. పోలీసులు అతనినే అనుమానించి సెల్లో వేస్తారు. స్వప్న లవర్ 'అబన్' వచ్చి అతనికి బెయిల్ ఇప్పిస్తాడు. స్వప్న అతని దగ్గరికి వెళ్లి ఉంటుందని బాలు భావిస్తాడు. కానీ స్వప్న తన దగ్గరికి రాలేదని అతను చెప్పడంతో బిత్తరపోతాడు. ఇంతకీ స్వప్న ఏమైనట్టు? అనేదే కథ. తన భార్య కనిపించకుండా పోయిందంటూ ఒక భర్త పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయడం, పోలీసులు అతనినే అనుమానించడం .. అతని కదలికలపై నిఘా పెట్టడం వంటి కథలతో గతంలో చాలానే సినిమాలు వచ్చాయి. ఇక కొత్తగా తన జీవితంలోకి అడుగుపెట్టిన భార్య, వేరొకరిని ప్రేమిస్తుందని తెలిసి ఆమెను అక్కడికి పంపించడానికి అంగీకరించడం వంటి సన్నివేశాలు కూడా తెరపై చూసినవే. అలాంటి ఒక కథనే ఇది. ఇష్టం లేకుండా బాలూని స్వప్న పెళ్లి చేసుకోవడం .. ఆమె అతణ్ణి టార్చర్ చేయడం .. అతను భరిస్తూ వెళ్లడం వంటి సన్నివేశాలు ఫస్టాఫ్ లో ప్రేక్షకుల ముందుకు వస్తాయి. ఇక ఆమె కనిపించకుండా పోవడంతో హీరో వెతుక్కుంటూ వెళ్లడం వంటి సన్నివేశాలతో సెకండాఫ్ కొనసాగుతుంది. సాధారణంగా వివాహమైన తరువాత కొంతమంది అమ్మాయిలు బాంబ్ పేలుస్తుంటారు. తాను వర్జిన్ కాదనీ ... తాను ఆల్రెడీ వేరొకరిని లవ్ చేస్తున్నాననీ .. తాను అతనితో వెళ్లిపోతానని. అయితే పెళ్లిచూపులలోనే చాటుకు పిలిచి ఈ విషయాలన్నీ చెబుతుంది స్వప్న. అయినా హీరో ఆమె మెడలో సంతోషంగా తాళి కడతాడు. ఫస్టు నైట్ ఆమె దగ్గరికి రానీయకపోయినా, దిండూ దుప్పటి తీసుకెళ్లి ఓ మూలాన సర్దుకుంటాడు. స్వప్న తల్లిదండ్రుల ముందు తన వ్యక్తిత్వమే సరైనది కాదనేలా నాటకమాడతాడు. ఇవన్నీ అతను ఎందుకు చేస్తున్నట్టు అనే అనుమానం మనకి మాత్రమే కాదు, స్వప్న లవర్ కి కూడా వస్తుంది. ఈ ప్రశ్నలన్నింటికీ మనకి ఒక ఆన్సర్ దొరుకుతుందేమోనని అనుకుంటాము. నిజంగానే హీరో అంతటి విశాల హృదయంతో ప్రవర్తించడం వెనుక బలమైన కారణం ఏదో ఉందని భావిస్తూ .. అదేంటో చూద్దామని వెయిట్ చేస్తాము. ఆ కారణం మరేదో కాదు .. ఆమె పట్ల అతనికి గల ప్రేమనే అని తెలిసినప్పుడు ఆడియన్స్ పరిస్థితి ఎలా ఉంటుందనేది ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదనుకుంటా. వరుణ్ సందేశ్ .. శ్వేతా బసు ప్రసాద్ తమ పాత్రలలో బాగానే చేశారు. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తాయి. తనకి బాయ్ ఫ్రెండ్ ఉన్నాడనీ .. తాను వర్జిన్ కాదని చెప్పిన అమ్మాయిని హీరో పెళ్లి చేసుకుంటాడు. ఫస్టు నైట్ రోజున హ్యాపీగా ఆమె గదిలోకి అడుగుపెడతాడు. తనని ఆమె దూరం పెట్టి .. ఆ తరువాత బాయ్ ఫ్రెండ్ ను కలిస్తే ఊరుకుంటాడు. ఆమె కోసం తన కేరక్టర్ పై మచ్చ వేసుకుంటాడు. ఇవన్నీ హీరోకి గల గొప్ప లక్షణాలని అనుకున్నారేమో తెలియదు గానీ, ఆడియన్స్ మాత్రం ఈ త్యాగాల చిట్టాను తట్టుకోలేరనే చెప్పాల్సి ఉంటుంది.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com